ప్రజాజ్యోతి
ఆదివారం । 5 । మే । 2024
ఖమ్మం

### లోక్ సభ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా.సంజయ్ జి కోల్టేతో కలిసి

# ఈవిఎం యంత్రాల ప్రక్రియను పూర్తి చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి, మే 4, ప్రజా జ్యోతి:
లోకసభ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వారీగా పారదర్శకంగా ఈవిఎం యంత్రాల కేటాయింపు పూర్తి చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం లోకసభ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే తో కలిసి ఈవిఎం యంత్రాల రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంటు పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా

మిగతా 2లో

# బిజెపికి ఒకసారి అవకాశం ఇవ్వండి

### ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావును గెలిపించాలి

### మధిరలో భారీ బహిరంగ సభ బిజెపి వక్తల పిలుపు

### బిజెపిలో చేరిన టిడిపి వార్డు కౌన్సిలర్

మధిర, మే 4, ప్రజాజ్యోతి :
కాంగ్రెస్ బిఆర్ఎస్ కు గతంలో అవకాశం ఇచ్చారని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఒకసారి బిజెపికి అవకాశం కల్పించాలని పలువురు బిజెపి నేతలు పిలుపునిచ్చారు. ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి మధిరలో కమల దళ శంఖారావ పేరిట భారీ బహిరంగ సభ సుశీల డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడారు. ఈ పదేళ్లలో మన విద్య కోసం కళాశాలలు, ఉపాధి కోసం పరిశ్రమలు, వ్యవసాయదారుల కోసం పరిశ్రమలు గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజ్ లు ఉన్నాయా అని ప్రశ్నించారు. గతంలో పనిచేసిన ఎంపీలు ఎందుకు అభివృద్ధి చేయలేదని



మిగతా 2లో

# తెలంగాణ ప్రజల హక్కులు కాపాడాలి అంటే బీ.ఆర్.యస్ ఎంపీలు పార్లమెంట్ లో ఉండాలి

### రానున్న రోజుల్లో బీ.ఆర్.యస్ పార్టీదే భవిష్యత్, ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది.

### సాగునీరు, తాగునీరు, కరెంటు కష్టాలు తీసుకువచ్చిన కాంగ్రెస్ కి ఓటు తో బుద్ధి చెప్పాలి

### మధిర పట్టణం లో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీ లో బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

### పాల్గొన్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, కూరాకుల నాగభూషణం

మధిర, మే 4, ప్రజాజ్యోతి:
తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడాలి అంటే బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీలు పార్లమెంట్ లో ఉండాలని ఖమ్మం పార్లమెంట్ బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీ అభ్యర్ధి నామ నాగేశ్వరరావు తెలిపారు రానున్న రోజుల్లో బీ.ఆర్.యస్ పార్టీదే భవిష్యత్ అన్నారు. శనివారం నాడు మధిర నియోజకవర్గ కేంద్రం మధిర పట్టణం లో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు , మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, కూరాకుల నాగభూషణం తో కలసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో బీ.ఆర్.యస్ జెండా ఎగరడం ఖాయమ న్నారు. శాసనసభ ఎన్నికల ముందు





మిగతా 3 లో

# నమ్మకమైన నాయకుడు నామానే గెలిపించండి

### నేనెప్పుడూ మీ మనిషినే...మళ్ళీ మీ మధ్యలోకి వస్తా..!

### మీ కష్ట సుఖాల్లో పాలుపంచుకొంటా.!!!

### పాలేరు టిఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి

తిరుమలాయపాలెం, మే 4, ప్రజా జ్యోతి :
గతంలో జరిగిన పొరపాటు మళ్లీ జరగకుండా జాగ్రత్త పడాలన్నారు... పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, శనివారం రోజున ఆయన పాలేరు నియోజక వర్గం, తిరుమలయపాలెం మండలం లోని కొక్కిరేణి, మేడిద పల్లి, గోపాయిగూడెం, పాతర్లపాడు, సుబ్లేడు , హస్నాబాద్, బచ్చోడు, రాజారాం, పైనంపల్లి, జూపెడ, సోలిపురం, ఆయా గ్రామాల్లో ఖమ్మం





మిగతా 3 లో

# బిజెపికి ఒకసారి అవకాశం ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోడీ అన్ని రాష్ట్రాలలో అడిగిన వారికి అడిగినంత ఇచ్చారని ఖమ్మం గురించి ఎంపీలు ఎందుకు అడగలేకపోయారని దుయ్యబట్టారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లను గెలిపిస్తే వారు స్వంత లాభాల కోసం కుటుంబీకుల కోసం కృషి చేస్తారు తప్ప మన ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం మన కోసం మన ప్రజల కోసం ఆలోచించడం లేదన్నారు. కనీసం వారికి ఆలోచించే టైం కూడా లేదన్నారు. ఒక రేమో కొడుకు, ఇంకోరు వారి భార్య కోసం మరొకరు తమ్ముడి కోసం పార్లమెంట్ టికెట్లు ఇప్పించుకొని కార్యక్రమంలో ఉంటే చివరికు వియ్యంకుడు కు ఇప్పించుకున్నారని ఆరోపించారు. ఇక్కడ పుట్టిన బిడ్డను కాబట్టి ఇక్కడ సమస్యలు తెలుస్తాయి మనం ఏ అభివృద్ధి చేసుకుంటే మంచిదో మనకు అర్థమవుతుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర



మోడీ భారత దేశం ని ప్రపంచంలోనే మంచి దేశంగా తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అబద్దాలు చెప్పి పబ్బం గడుపుకుందని మళ్లీ మోసం చేసేందుకు వస్తున్నారని జాగ్రత్తగా ఉండాలన్నారు. 600 సంవత్సరాలు అయోధ్య కల సహకారం చేసిన మహానాయకుడు నరేంద్ర మోడీ అన్నారు. మనకి ఏ అవసరాలు ఉన్నా తీర్చడానికి మోడీ ఉన్నారని వారిని తీసుకురావడానిక ఈ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈసారి ఖమ్మం చరిత్ర సృష్టించబోతుందని , మీరందరూ చైతన్యవంతులు కాబట్టి కాంగ్రెస్ మోసగాళ్లకు బుద్ధి చెప్పి మన అభివృద్ధికి మనం ఓటు వేసుకుందాం అన్నారు. ఈవీఎం బ్యాలెట్ లో నాల్గో నంబర్ మీద ఓటేసి కమలం గుర్తు కు ఓటు వేసి నన్ను గెలిపించి ఢిల్లీకి పంపించాలని కోరారు సభలో పాల్గొన్న మాజీ మంత్రి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ రామారావు మాట్లాడుతూ అగ్ర కులాలకు 10 శాతం రిజర్వేషన్ ను గత ఎన్నికల సమయం లో ప్రధానమంత్రి మోడీ ఇచ్చారని గుర్తు చేశారు. అలా%శీ%టి వ్యక్తి రిజర్వేషన్ రద్దు చేస్తారని అనడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ 400 సీట్లతో మోడీ ప్రభుత్వం ఏర్పడుతుంటే ఖమ్మం నుంచి తాంత్ర వినోద రావును గెలిపించాలని కోరారు. మధిర ఎమ్మెల్యేగా 4 సార్లు గెలిచిన భట్టి ఎం చేశారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలు లేకపోయినా జాతీయ రహదారులు బ్రిడ్జి కట్టించామన్నారు పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ మోడీ గ్యారెంటీ అంటే ఎలా చేస్తారో తాంత్ర వినోద రావు కూడా అదే గ్యారంటీతో పనిచేస్తారని పేర్కొన్నారు. ఇటీవల బొనకల్లు లో గొర్రెల రుణాలకు సంబంధించి సమస్య వస్తే వినోద్ రావు అధికారులతో మాట్లాడి పరిష్కరించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ఓటు వేసి మురిగి పోవద్దు అంటే బీజేపీ కి ఓటు వేయాలి కోరారు.మధిర టిడిపి ఒకటవ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ పగిడిపల్లి విజయ ఆమె మద్దదదారులు టిడిపి నుంచి బీజేపీ లో చేరారు. సభకు ముందు నిర్వహించిన ఆట, పాట ఆకట్టుకున్నాయి. బిజెపికి ఓటు వేయాలని, నరేంద్ర మోడీ పాలన తీరును కళాకారులు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వరరావు, పార్లమెంట్ ప్రభారి శ్రీకాంత్, మహిళా మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యురాలు వీరపనేని పద్మ, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, అసెంబ్లీ ప్రభారీ విష్ణు వర్ధన్ రెడ్డి, పెరుమాళ్ళపల్లి విజయ్ రాజు చిలువేరు సాంబశివరావు, రామిశెట్టి నాగేశ్వరరావు వేణుగోపాల్ రెడ్డి, గుగులోత్ నాగేశ్వరావు, పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, విరపనేని అప్పారావు, నూతక్కి నరసింహారావు, ఆలస్యం వరప్రసాద్, అలిక శ్రీకాంత్, మర్శకట్ల స్వర్ణకర్ తాళ్లూరి సురేష్, దేవరకొండ కోటేశ్వరరావు,తదితర



# ఈవిఎం యంత్రాల ప్రక్రియను పూర్తి చేసిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)




మొదటి దశలో ఈవిఎం యంత్రాలను సంబంధిత జిల్లా ఎన్నికల అధికారులు మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని అన్నారు. రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అసెంబ్లీ సెగ్మెంట్లకు కేటాయించిన ఈవీఎం యంత్రాలను పోలింగ్ కేంద్రాల వారీగా పారదర్శకంగా ఆన్ లైన్ సాఫ్ట్ వేర్ ఉపయోగించి కేటాయించడం జరిగిందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియలో పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవీఎం యంత్రాలు, అదేవిధంగా అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కేటాయించిన రిజర్వ్ ఈవీఎం యంత్రాల వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసినట్లు తెలిపారు. ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 355 పోలింగ్ కేంద్రాలు, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ లో 290, మధిర అసెంబ్లీ సెగ్మెంట్ లో 268, వైరా అసెంబ్లీ సెగ్మెంట్ లో 252, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ లో 294, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ లో 253 పోలింగ్ కేంద్రాలు, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ లో 184 పోలింగ్ కేంద్రాలకు తలా 3 బ్యాలెట్ యూనిట్లు, 1 కంట్రోల్ యూనిట్, 1 వివిప్యాట్ లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండమైజేషన్ చేసి కేటాయించినట్లు తెలిపారు. రెండవ ర్యాండమైజేషన్ కు సంబంధించి హార్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు రిటర్నింగ్ అధికారి అందించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి కేటాయించిన ఈవిఎం యంత్రం మాత్రమే పోలింగ్ కు వినియోగించడం జరుగుతుందని, పోలింగ్ సమయంలో ఏజెంట్ సదరు వివరాలు సరి చూసుకోవచ్చని, ఈవిఎం యంత్రం మరమ్మత్తు గురైతే సదరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో రిజర్వులో ఉన్న ఈవిఎం యంత్రాలతో భర్తీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్ఏ. విద్యాసాగర్, స్వతంత్ర అభ్యర్థులు చిట్టిమల్లు, జోగ్రామ్, ఎం. రవిచందర్ చౌహాన్, పార్టీల, అభ్యర్థుల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో బిజెపిని తిరస్కరించండి..

## వెనుకబాటు ఆధారంగా రిజర్వేషన్లు ఉండాలి...

## సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు: చలమాల విఠల్ రావు

పెనుబల్లి, మే 4, ప్రజాజ్యోతి:




స్థానిక చలమాల సూర్యనారాయణ భవనంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరపతి రావు అధ్యక్షతన శనివారం జరిగిన ముఖ్యుల సమా వేశంలో సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు చలమాల పాల్గొని మాట్లాడుతూ, బిజెపి నోరు తెరిస్తే అన్ని అబద్ధాలేఅని, దాని వాట్స్అప్ యూనివర్సిటీలో చెప్పే మాటలన్నీ బూటకమేనని. ప్రజలను మత రాజకీయాలు చేస్తూ మెజార్టీ వర్గం ఓట్లు తండుకోవటం కోసం ప్రయత్నం చేస్తుం దని. దళిత,గిరిజన,వెనుకబడిన, వర్గాల రిజర్వేష న్లను ఎత్తివేసే కుట్రకు తెరలేపిందని, పోరాట చరిత్ర ఉండి లౌకిక శక్తులు బలంగా ఉన్న తెలం గాణ రాష్ట్రంలో బిజెపిని ఎండగట్టటం సిపిఎం పార్టీ విధానం అని ఆయన అన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి పోటీ చేస్తున్న, రామ సహాయం రఘురాం రెడ్డి గారిని గెలిపించడంలో సిపిఎం పెనుబల్లి మండల శ్రేణులు, ముందు ఉంటాయని, మండలంలో అనేక గ్రామాల్లో తిరిగి విస్తృతమైన ప్రచారం చేస్తూ, కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థిని గెలుపుకు ఉపయోగపడతామని ఆయన అన్నారు. నియంతృత్వ ధోరణి అవలంబించిన బిఆర్ఎస్ ను మతోన్మాద శక్తులు రెచ్చగొట్టే బిజెపిని ఓడించడం ద్వారానే లౌకికశక్తులు విజయం సాధిస్తాయని, చలమాల విఠల్ రావు అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు తాంత్ర రాజేశ్వరరావు, నల్లమల అరుణ ప్రతాప్, చలమాల నరసింహారావు , పోటు రాజారావు, కండే సత్యం, తడికమళ్ళ చిరంజీవి, మరకల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల హక్కులు కాపాడాలి అంటే బీ.ఆర్.యస్ ఎంపీలు పార్లమెంట్ లో ఉండాలి

(మొదటి పేజి తరువాయి)

420 మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ఆరు గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ కు ఓటేసి తప్పు చేశామని రైతులు, ప్రజల నుండి వినిపిస్తుందని తెలంగాణ ప్రజలు తిరిగి కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. సాగునీరు, తాగునీరు, కరెంటు కష్టాలు తీసుకువచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు తో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో రైతాంగం తో పాటుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. రైతులకు పండిన వరి పంటకు రూ. 500/- వందల రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓటు అడగడానికి కాంగ్రెస్ వాళ్లు వస్తే మహిళలకు ప్రతి నెల ఇస్తా అన్న 2500/- వందల తో పాటుగా కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇవ్వాలని నిలదీయండి అని తెలిపారు. కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందించిన తీరును వివరించాలని కోరారు, రైతుల కోసం రైతు బంధు, రైతు బీమా లాంటి విప్లవాత్మక పథకాలు దేశం లోనే ఎక్కడ లేవని అలాంటి పథకాలను తెలంగాణ రాష్ట్రం లో అమలు చేసి రైతుకు పెట్టుబడి సహాయం, పుష్కలంగా సాగునీరు, ఉచిత విద్యుత్, పంట కొనుగోలు చేసి రైతు కుటుంబాలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. తను ఎంపీ గా గెలవకముందు ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఒక్క నేషనల్ హైవే కూడా ఉండేది కాదని తరువాత కేంద్రం పై పోరాడి పలు రోడ్లను నేషనల్ హైవే లాగా మార్చడం తో పాటుగా వందల కోట్ల నిధులు కేంద్రం నుండి తీసుకువచ్చి ఎన్నో గ్రామాల మధ్య లింక్ రోడ్లను బీటీ రోడ్లగా మార్చమని గుర్తు చేశారు అలానే రైల్వే పనులు కూడా పూర్తి చేసుకున్నమన్నారు. ఈ ప్రచార కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ మొండితోక లత జయకర్, మండల, టౌన్ పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వరరావు, సహకార సంఘం చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్, రంగిశెట్టి కోటేశ్వరరావు, అరిగే శ్రీనివాసరావు, చిత్తారు నాగేశ్వరరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, వాసిరెడ్డి నాగేశ్వరరావు, చావా వేణు, కూన నరేందర్ రెడ్డి, అబ్బూరి రామన్ సహ పలువురు ప్రజాప్రతినిదులు, నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

---

# రాజకీయాలకి అతీతంగా టిడిపి కుటుంబ సభ్యులకు ఎప్పుడు అండగానే ఉంటా..

## -నేను మీవాడిని మీ ఓటుతో ఆదరించండి ఎంపీ ఎన్నికల్లో గెలిపించండి..
## -టీడీపీ సమావేశంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ
## -స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తితో, చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాజకీయాల్లోకి వచ్చానని నామ వ్యాఖ్య
## -ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని ప్రధాని మోడీకి లేఖ రాశా
## -తెలుగుదేశం పార్టీతో నాకు ఉన్న అనుబంధం ఎవరు వేరు చేయలేనిది
## -ఖమ్మం లో జిల్లా టీడీపీ కార్యాలయానికి వెళ్లి ఎన్టీఆర్కు నివాళు అర్పించిన బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి, మే 4, ప్రజా జ్యోతి:



స్వర్గీయ నందమూరి తారక రామారావు స్ఫూర్తితో, నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాజకీయాల్లోకి వచ్చానని బీ.ఆర్.యస్ ఖమ్మం పార్లమెంట్ ఎంపీ అభ్యర్ధి నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు శనివారం నాడు ఉదయం ఖమ్మం లోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయానికి వెళ్లిన ఆయన అక్కడ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షుడు డా. వాసిరెడ్డి రామనాథం తో కలసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళుర్పించారు అనంతరం అక్కడ టీడీపీ పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో తను ఎంపీ గా ఉండి పార్టీ లోక్ సభ ఫ్లోర్ లీడర్ గా పార్లమెంట్ లో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు కోసం కృషి చేసి పట్టుబట్టి పార్లమెంట్ హాల్ లో అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని పెట్టించడం జరిగిందని అందుకు చాలా గర్వంగా, అదృష్టంగా బావిస్తున్న అన్నారు అలానే ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని ప్రధాని మోడీ కి లేఖ రాయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీతో తనకు ఉన్న అనుబంధాన్ని ఎవరు వేరు చేయలేరని పేర్కొన్నారు. ఆనాటి మహారాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల ప్రయోజనాలు దెబ్బతినేలా బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం చేస్తుంటే నారా చంద్రబాబు నాయుడు అద్వర్యం లో వెళ్లి పెద్ద ఎత్తున నిరసన దీక్ష చేయడం జరిగిందని ఆ సమయం లో అక్కడ పోలీస్ వారు చేసిన లాఠీ ఛార్జ్ లో చంద్రబాబు కు తగలబోయిన లాఠీ దెబ్బకు అడ్డు వెళ్లి ఆ లాఠీ దెబ్బ తిన్న చరిత్ర తెలుగుదేశం పార్టీలో తనది అన్నారు. రాజకీయాలకు అతీతంగా టీడీపీ కుటుంబ సభ్యులకు ఎప్పుడు అండగానే ఉన్నానని భవిష్యత్ లో కూడా అలానే ఉంటానని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనాడు చేపట్టిన సైకిల్ యాత్రను, బాబు పాదయాత్ర సందర్భంగా పైలాన్ ఏర్పాటు సహా పలు విషయాలను ఆయన గుర్తు చేసుకున్నారు. జిల్లాలో ఎన్నో చోట్ల ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటు సహా పార్టీ కార్యాలయాల నిర్మాణం లో తనక్ పాత్ర ఉందని తెలిపారు ప్రస్తుతం ఉన్న రాజకీయాలను గమనించి టీడీపీ శ్రేణులు పార్లమెంట్ ఎన్నికల్లో తనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు కొండబాల కరుణాకర్, తాళ్లూరి అప్పారావు, సానెబోయిన శ్రీను, పాలడుగు కృష్ణప్రసాద్, నల్లమల రంజిత్, మందటి నరేష్, వకుంతల వంశీ, మందపల్లి కోటి, కూచిపూడి జై, రజని, స్వప్న, నల్లమల శ్రీను, దామా శ్రీను సహ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# నమ్మకమైన నాయకుడు నామానే గెలిపించండి

(మొదటి పేజి తరువాయి)



పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, విజయాన్ని ఆకాంక్షిస్తూ... గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలు దగ్గరకు నేరుగా వెళ్లి నమ్మకమైన నాయకుడు నామ నాగేశ్వరరావుకి ఓట్లు వేసి అత్యధికంగా మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. గతంలో కాంగ్రెస్ దొంగ హామీలతో మీ చేత ఓట్లు వేయించుకుందని ఆ హామీలు నెరవేరాలంటే మీరు తప్పకుండా బిఆర్ఎస్ పార్టీ గొంతుకను పార్లమెంటులో ఉంచాలన్నారు. అంతేకాకుండా అసెంబ్లీ ఎన్నికల్లో నాకు ఓటు వెయ్యకుండా బాధపడే వ్యక్తులు, ఈసారి నామకు వేసి ఆ బాధను తీర్చుకోండి అని అన్నారు. నేను ఎప్పుడూ ప్రజల మనిషినేనని మళ్లీ కొంత సమయం తర్వాత ప్రజల వద్దకే వచ్చి ప్రజల సమస్యలు తీరుస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త తాళ్లూరు జీవన్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న, కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ఆలు దాసు ఆంజనేయులు, తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, కొప్పుల శ్రీనివాసరావు, చావా వెంకట్రావు, గంట కృష్ణ, సోషల్ మీడియా అధ్యక్షులు ఆర్మీ రవి, గుజ్జా రామకృష్ణ, పోలేపొంగు రామచంద్రు, పాల వెంకన్న, కాసిమల్ల మహి, పోలేకపోయిన ఏడుకొండలు, కొప్పుల శ్రీనివాస్, మేకల తండ మాజీ సర్పంచ్ బోడ హైమావతి, బోడ రాంబాబు, శ్రీను, అనిల్, గోపి, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

---

# తాళ్లూరి దర్గయ్య మృతికి నివాళులర్పించిన తల్లాడ జర్నలిస్టులు..

తల్లాడ, మే 4, ప్రజాజ్యోతి:

టీయూడబ్ల్యూజే(ఐజేయూ) సత్తుపల్లి డివిజన్ కమిటీ ఉపాధ్యక్షులు, పలు పత్రికల్లో విలేకరిగా విధులు నిర్వహించి అనారోగ్యంతో మృతిచెందిన తాళ్లూరి దర్గయ్యకు శనివారం తల్లాడ జర్నలిస్టులు నివాళులు అర్పించారు. శనివారం అన్నారుగూడెం గ్రామంలో సీనియర్ పాత్రికేయులు ఎండి బహుదూర్, టీకే ప్రసన్నన్ ఆయన మృతికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. దర్గయ్య కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. నివాళులర్పించిన వారిలో జర్నలిస్టులు గొడ్ల బాబురావు, దేవబత్తిని సీతారాములు, వేము విజయ్, కొత్తపల్లి విజయ్, తదితరులు ఉన్నారు.

# వచ్చే 30 ఏళ్లు దేశ భవితను తేల్చే ఎన్నికలివి : రాకా సుధాకర్

- పాల్గొన్న విద్యావంతుల మేధావులు
-రామ మందిర పురోభివృద్ధి జరిగినప్పుడల్లా దేశంలో పెను మార్పులు
-భావి తరాలకు ఇండియా కావాలా భారత్ కావాలా?
-ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ఐదో స్థానం నుంచి మూడో స్థానానికి ఎదిగింది
-ఈసారి బిజెపిని గెలిపిస్తే భారతదేశం ప్రపంచానికి విశ్వ గురువుగా విరాజిల్లుతుంది
-ఖమ్మం జిల్లాలో సమస్యల కన్నా అవకాశాలు ఎక్కువ తాండ్ర వినోద రావు
-గడచిన పదేళ్లలో జిల్లాకు ఒక్క పరిశ్రమ కూడా రాలేదు



ఖమ్మం ప్రతినిధి మే 4 ప్రజాజ్యోతి:

ఖమ్మం 2024 పార్లమెంట్ ఎన్నికలు వచ్చే 30 ఏళ్ల భారతదేశ భవితను నిర్ణయిస్తాయని, దేశాన్ని అగ్రగామిగా నిలిపే సమర్థ నాయకత్వాన్ని ప్రజలు ఎన్నుకోవాలని ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, సీనియర్ జర్నలిస్టు, అనువాదకుడు, వక్త రాకా సుధాకర్ రావు పిలుపునిచ్చారు. "ఈ ఎన్నికలు అత్యంత కీలకమైనవని, ఇది భారత్ కు, ఇండియాకు మధ్య జరిగే పోరాటమని ప్రతి ఒక్కరు జాగ్రత్తగా అలోచించి సమర్ధమైన, బలమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలి," అని ఆయన శుక్రవారం రాత్రి జరిగిన ఖమ్మం విద్యావంతుల సమావేశంలో అన్నారు. 'భారతీయ జనతా పార్టీకి ఎందుకు ఓటు వేయాలి?' అన్న అంశంపై విద్యావంతులు, మేధావులు, ఆలోచనా పరులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. పన్నెండేళ్ల పాటు ఈశాన్య భారతంలో పూర్తిస్థాయి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రచారక్ గా బాధ్యతలు నిర్వహించి, 20 ఏళ్లకు పైగా తెలుగు, ఇంగ్లిష్ పత్రికల్లో పనిచేసిన రాకా సుధాకర్ రావు ప్రసంగం వినడానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా లో వివిధ ప్రాంతాల నుంచి 600 కు పైగా విద్యావంతులు హాజరయ్యారు. జన శక్తి ప్రభావం రాజకీయ గతిని మారుస్తుందని, నరేంద్ర మోడీ ని బలోపేతం చేస్తే భారత్ విశ్వగురువుగా, జగజ్జేతగా నిలుపుతారని ఆయన అన్నారు. 'చిన్న చిన్న ప్రయత్నాలతో పెద్ద పెద్ద ఫలితాలు వస్తాయన్నారు. విద్యావంతులు, మేధావుల వంటి ఆలోచనా పరులు సమాజంలో చైతన్యాన్ని రగిల్చే పవిత్ర కార్యంలో కీలక భూమిక పోషించాలని అన్నారు. ఓట్ (ఓటు వేయడం), సపోర్ట్ (మద్దతు తెలపడం), ప్రమోట్ (ప్రచారం చేయడం) మీద దృష్టి కేంద్రీకరించాలి," అని అయన అన్నారు.




దేశ సమగ్రాభివృద్ధికి పాటుపడుతూ, వ్యాక్సిన్‌తో ప్రపంచాన్ని ఆదుకుని, వీసాలు ఇవ్వనన్న దేశాలు కూడా ఎర్ర తివాచీలు పరిచేలా చేసిన మోడీ నాయకత్వం అవసరం ఈ దేశానికి ఎంతైనా ఉందని అన్నారు. చరిత్రను మార్చే సామర్థ్యం జన శక్తికి ఉందని, 2024 లో భారత్ గెలవాలా? ఇండియా గెలవాలా? అన్నది ప్రజలు నిర్ణయించుకోవాలన్నారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం విషయంలో ప్రగతి సాధిస్తున్న ప్రతిసారీ దేశంలో ప్రగతి జరిగిందని, ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ నుండి మూడో స్థానానికి చేరుకోనున్న్నదని అయన అన్నారు. అయోధ్యలో కరసేవకు రెండు వేల మందిని పంపిన ఖమ్మం జిల్లా ప్రజలు విజ్ఞతతో అలోచించి మోడీ ని, అయన ప్రతినిధిగా ఖమ్మం అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ను ఎన్నుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఖమ్మం ఎంపీ అభ్యర్థి వినోద్ రావు మాట్లాడుతూ

ఖమ్మంలో సమస్యలకన్నా అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని పదేళ్లలో ఖమ్మం అనుకున్నంత అభివృద్ధి జరగలేదన్నారు. ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమ గానీ, ఐఐటీ వంటి విద్యా సంస్థ గానీ, వ్యవసాయానికి ఉపకరించే సంస్థలు గానీ రాలేదన్నారు. అక్కడ ఇచ్చేందుకు మోడీ ఉన్నారు. ఖమ్మానికి తెచ్చేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. ఒక సారి బీజేపీ కి అవకాశం ఇవ్వండి," అని అయన అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో గోంగూర వెంకటేశ్వర్లు , రక్ష హాస్పిటల్, శీలం పాపారావు, శీలమ్స్ హాస్పిటల్, శెట్టిపల్లి నాగేశ్వరరావు, నారాయణ హాస్పిటల్, డా కావ్య చంద్ యాలముడి, మోతుకురి నారాయణ రావు జిల్లా అధ్యక్షులు, సేవా భారతి వెంపటి లక్ష్మీనారాయణ, మాజీ అధ్యక్షుడు, ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఖమ్మం మాజీ గవర్నర్ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ చంద్ర రాజేంద్ర ప్రసాద్, జిల్లా అధ్యక్షులు, ప్రజ్ఞా భారతి శివరాజు శ్రీనివాసరావు, భారతీయ నజ్దార్ సంఘ్, ఖమ్మం జిల్లా కె. శ్రీనివాసరావు, స్వదేశీ జాగరణ్ మంచ్, కేశవ్ పటేల్, పటేల్ సమాజం, చైన్ సింగ్, రాజస్తాన్ సమాజం, ఖమ్మం, డా. తోటకూర అంజమ్మ మానవ హక్కుల సంఘం, ఖమ్మం మరియు నేషనల్ కన్వీనర్ సఖి, కనగంటి నాగమణి, అధ్యక్షురాలు, దుర్గా వాహిని,

ఊరే సురేందర్, రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయి, హర్కార శ్రీరాంరావు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాద పరిషత్, నేరెళ్ళ శ్రీనివాసరావు జిల్లా అధ్యక్షులు భారతీయ వికాస్ పరిషత్ మరియు అధ్యక్షులు జిల్లా బార్ అసోసియేషన్, ఖమ్మం, సుగ్గల వెంకటేశ్వరరావు గుప్త జిల్లా కార్యదర్శి, న్యాయవాద పరిషత్ నామవరపు శ్రీనివాస శర్మ జిల్లా అధ్యక్షుడు, అఖిల భారతీయ గ్రాహక్ పంచాయత్, గోళ్ళమూడి సత్యప్రసాద్, న్యాయవాది ఆమనగంటి వెంకటరమణ, న్యాయవాది నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు, న్యాయవాది వేములపల్లి రాంబాబు, న్యాయవాది, పసుమర్తి లలిత, న్యాయవాది గెల్లా టాండన్, సీనియర్ ఆడిటర్, తోకల రవి కుమార్,ఆడిటర్ మరియు కార్యదర్శి, భారతీయ వికాస్ పరిషత్ గోళ్ళముడి మల్లిఖార్జున శర్మ, విశ్రాంత ఉపాధ్యాయుల రాష్ట్ర కో కన్వీనర్, వక్కలంక సుబ్రహ్మణ్యం, మేకల బిక్షమయ్య, గార్డెన్స్, కొలిపాక శ్రీదేవి, న్యాయవాది, మట్టా దుర్గాప్రసాద్ రెడ్డి,కాండూరి ఆదిత్య సరస్వతికుమార్, జ్యోతిష్యుడు, కీసర జయపాల్ రెడ్డి, సామాజిక సమరసతా వేదిక, మందడపు ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.


---

# దైవజనుల సదస్సు

## హాజరైన రామసహాయం రఘురాంరెడ్డి,పొంగులేటి ప్రసాద్ రెడ్డి

ఖమ్మం, మే 4, ప్రజా జ్యోతి:

ఖమ్మం నగరంలో ఎస్ ఆర్ గార్డెన్ లో జరిగిన దైవజనుల సదస్సు ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామ సహాయం రఘురాం రెడ్డి మరియు పొంగులేటి ప్రసాద్ రెడ్డి లు పాల్గొన్నారు . వారికి ఘన స్వాగతం పలికి శాలవలతో ఖమ్మం జిల్లా మహాసేన పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు ఖమ్మం జిల్లా మహాసేన పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మంద సంజీవరావు , ప్రధాన కార్యదర్శి పసలపూడి రమేష్ , ఉపాధ్యక్షులు ఎం.ఎస్.చిన్ని డేవిడ్ , పి రవి కిరణ్ , నందిపాటి అభిషేక్ , ఇమ్మానుయేలు , మారపాక.పృధ్వి తదితరులు సన్మానించారు . ఈ సందర్భంగా అధ్యక్షులు మంద సంజీవరావు , రూరల్ మండలం అధ్యక్షుడు తెల్లారిపెల్లి రమేష్ మాట్లాడుతూ సుమారుగా ఖమ్మం టౌన్ రఘునాథపాలెం మండలంలో 2000 మంది దైవజనుల కుటుంబాలు ఉన్నాయని మాకు ఖమ్మం టౌన్



లో బర్రెలు గ్రౌండ్ మరియు క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ కావాలని వారికి వినిపించుకోవడం జరిగినది . దీనికి వారు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి ప్రతి మండలానికి అవసరమైన బరేలి గ్రౌండ్ మండలానికి ఒక క్రిస్టియన్ కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నిస్తామని అన్నారని అధ్యక్షులు మంద సంజీవరావు పేర్కొన్నారు

# ప్రపంచంలో అతిపెద్ద అవినీతి పార్టీ బిజెపి

## -బిజెపి ఓటమి దేశానికి రక్ష

## -సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి, మే 4, ప్రజాజ్యోతి: రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడించడం ద్వారా దేశంలో ప్రజాస్వామ్యాన్ని, లౌకిక విలువలని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు మీద ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం 3 టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం బలపరిచిన




ఇండియా కూటమి అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి చేతి గుర్తు ను గెలిపించాలని భారీ ప్రదర్శన, బోస్ బొమ్మ సెంటర్ లోసభ నిర్వహించడం జరిగింది. త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలోని 16 వేల కోట్ల రూపాయలు ఎలక్ట్రోల్ బాండ్ల ద్వారా పొంది లెక్కలు ప్రకటించకుండా అవినీతికి పాల్పడిన పార్టీ బిజెపి పార్టీ అని విమర్శించారు. ప్రపంచంలో ఏ రాజకీయ పార్టీ ఇంత పెద్ద స్థాయిలో అవినీతికి పాల్పడలేదని పేర్కొన్నారు. అదేవిధంగా గత అనేక సంవత్సరాలుగా ఉన్న దేశ ప్రజల సంపద అయిన ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ రంగ సంస్థల కోట్లాది రూపాయల విలువైన పరిశ్రమలు, భూములను అదానీ, అంబానీ లకు, కార్పొరేట్ కంపెనీలకు అంటగట్టారని విమర్శించారు. మరోపక్క మతోన్మాద చర్యలు రెచ్చగొడుతూ దేశ ప్రజల మధ్య చిచ్చుపెట్టే చర్యలు చేపడుతుందని విమర్శించారు. దేశంలో రాజ్యాంగ రక్షణ, దేశ భద్రత కోసం ఈ నెల 13న జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామసహాయం రఘురాం రెడ్డి చెయ్యి గుర్తుపట్టిపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎర్రం బాలగంగాధర్ తిలక్, సిపిఎం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, తుశాకుల లింగయ్య, కార్పొరేటర్ ఎర్ర గోపి నాయకులు వజినేపల్లి శ్రీనివాసరావు, ఎస్ కే సైదులు, పత్తిపాక నాగ సులోచన, బండారు వీరబాబు, షేక్ ఇమామ్, షేక్ మస్తాన్,ఎర్రారంజిత్,కార్మిక సంఘాలు హెచ్‌బుజ్జి,మేనాలమల్లికార్జున్,పేరయ్య పాల్గొన్నారు.

# బీజేపీ లాంటి మత తత్వ పార్టీలు దేశానికి ప్రమాదం

## మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్, సీపీఎం,సీపీఐ మిత్రపక్షాల నేతలు

మధిర, మే 4, ప్రజాజ్యోతి:

భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి, మిత్రపక్షాలు బలపరిచిన ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి అహంకారంతో దేశ రాజ్యాంగాన్ని మార్చేస్తానన్న పార్టీను నమ్మే ప్రసక్తే లేదు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అవమానపరిచే నేతలకి బుద్ధి చెబుతాం. బిజెపి లాంటి మతతత్వ పార్టీల పరిపాలన దేశానికి పెను ప్రమాదమని కాంగ్రెస్ సిపిఐ సిపిఎం నేతల పేర్కొన్నారు మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురం శెట్టి కిశోర్ అధ్యక్షతన కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ పార్టీల సమావేశంనిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ఎన్నికల మధిర నియోజక వర్గ ఇన్చార్జి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసంక్షేమపాలన కోసంకేంద్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వాన్ని ఎన్నుకుందాం అన్నారు. మతతత్వ బీజేపీ ఆటలు ఇకపైసాగవుఅని, ఇండియాకూటమికే ప్రజలుపట్టం కట్టబోతున్నారని అన్నారు.

**సిపిఎం, సిపిఐ పార్టీ నాయకులు మాట్లాడుతూ..**

బీజేపీ లాంటి మతతత్వ పార్టీలు దేశానికి ప్రమాదం అని బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తీసి వేస్తాం అని బహిరంగంగా చెబుతున్నారని. మళ్ళీ బీజేపీ పార్టీ గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తారు అని అన్నారు.. మతత్వ బీజేపీ పార్టీని ఓడించడానికి సీపీఎం, సీపీఐ పార్టీలు కాంగ్రెస్ తో కలసి నడుస్తున్నాయి అని అన్నారు. అహంకారంతో దేశ రాజ్యాంగాన్ని మార్చేస్తానన్న పార్టీను ప్రజలు నమ్మే ప్రసక్తే లేదని, బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అవమానపరిచే బీజేపీ పార్టీ ని ప్రజలు బుద్ధి చెప్పాలి అన్నారు.బిఆర్ఎస్, బిజెపిలను ప్రజలు నమ్మే ప్రసక్తి లేదని అన్నారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా సిపిఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవిబాబు సిపిఎం జిల్లా నాయకులు శీలం నరసింహారావు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మందడపు రాణి మండల కార్యదర్శి పూట్ల కొండలరావు సిపిఎం పట్టణ సెక్రెటరీ ఫణీంద్ర కుమారి కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్నాటి రామారావు, దేవి శెట్టి రంగారావు, మొండితోక సుధాకర్, బాణావత్ వెంకటరమణ నాయక్ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షుడు షేక్ బాజీ బీసీ సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండయ్య పట్టణ ఎస్సీ సెల్ నాయకులు మోదుగు బాబు బొల్లెద్దు రాజేంద్ర సిపిఎం నాయకులు ఎం సైదులు, పడకండి మురళి మరియు కాంగ్రెస్ పార్టీ సిపిఎం, సిపిఐ పార్టీల వివిధ హోదాలకు చెందిన నాయకులు డివిజన్ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## చెరువు పూడిక పేరుతో.. ఇటుక బట్టీలకు మట్టి

# చెరువులపై కన్నేసిన మట్టి మాఫియా

ముదిగొండ మే 4,ప్రజా జ్యోతి:

మండల కేంద్రంలో పొలాల్లోకి చేరాల్సిన చెరువు పూడిక మట్టి ఇటుక బట్టీలకు చేరుతోంది. పంట పొలాలకు సారాన్ని అందించేందుకు ఉపయోగపడే ఈ మట్టి అక్రమదారులకు జేబులు నింపుతోంది. ముదిగొండ కేంద్రంగా సాగుతున్న మట్టి మాఫియా చెరువులపై కన్నేసింది. రైతుల పొలాలకు చేరాల్సిన మట్టితో నిత్యం వ్యాపారం చేస్తూ కోట్లకు పడగలెత్తుతోంది. అధికారులు అండతో ఈ దందా కొనసాగుతోందని ఆరోపణలు ఉన్నాయి.దీంతో పూడిక మట్టి వ్యాపారం ఆరు ట్రాక్టర్లు మూడు బట్టీలు అన్నట్లు సాగుతోంది. నీటిపారుదల శాఖ అధికారులు చెరువుల నుంచి మట్టి లోతు కేవలం రెండు అడుగులు మాత్రమే తీయాలని ఉన్న వారికి ఇష్టం వచ్చినట్లుగా రెండు అడుగుల మించి తీయటం వలన భవిష్యత్తులో చెరువు ప్రమాదకర పరిస్థితికి చేరే ప్రమాదం ఉంది. కానీ అనుమతులు తెచ్చుకున్న వారు సుమారు 6నుండి8అడుగుల లోతు పైగానే జెసిబిల ద్వారా మట్టి తోలకాలు చేస్తున్నారు. దీంతో ఆ చెరువులు భవిష్యత్తులో ప్రమాదకరంగా మారనున్నాయని మండల ప్రజలు అంటున్నారు. అడ్డగోలుగా మట్టి తోలుతున్న ఎవరు పట్టించుకునే నాధుడే కరువయ్యాడు అని మండల ప్రజల వాపోతున్నారు.

# రామ సహాయం రఘురామిరెడ్డి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

## ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మడిపల్లి

చింతకాని, మే 4, ప్రజాజ్యోతి:



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయము రఘురాం రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరు శక్తివంతం లేకుండా కృషి చేయాలని మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మడిపల్లి భాస్కర్ కోరారు శనివారంమండల కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ సిపిఐ సీపీఎం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ సిపిఎం బలపరుస్తున్న ఖమ్మం పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ రామ సహాయ రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఉమ్మడి పార్టీలు కాంగ్రెస్ సిపిఐ సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏర్పాటు చేసి మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థి ప్రచారంలో ఏర్పాటు చేసే బహిరంగ సభకు ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు గెలువు అనేది ఎప్పుడో డిసైడ్ అయిందని అందరి పోతుబలంతో అత్యధిక మెజార్టీ కోసం కష్టపడి పని చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు కొప్పుల గోవిందరావు బందెల నాగార్జున సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు జమల జితేందర్ రెడ్డి రైతు సంఘం జిల్లా అధ్యక్షుల కొండపర్తి గోవిందరావు సిపి జిల్లా కమిటీ సభ్యులు దూసరి శ్రీరాములు పగిడిపల్లి ఏసు సిపిఎం మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానకి రాములు సిపిఐ మండల సహాయ కార్యదర్శి దూసరి గోపాలరావు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

# ఆరోగ్యవంతమైన జీవితానికి నవ్వు ఎంతో అవసరం

## -తెలంగాణ యోగ సంఘం అధ్య క్షులు , న్యాయవాది మరికంటి వెంకట్

ఖమ్మం, మే 4, ప్రజాజ్యోతి: ఆరోగ్యవంతమైన జీవితానికి నవ్వు ఎంతో ఉపయోగపడుతుందని తెలంగాణ యోగ సంఘం అధ్య క్షులు , న్యాయవాది మరికంటి వెంకట్ అన్నారు . ఆదివారం ప్రపంచ నవ్వుల దినోత్సవం సందర్భంగా ప్రపంచశాంతి కై నవ్వుదాం అని పిలుపునిచ్చారు . ప్రపంచ ఆరోగ్య సంస్థ 1995 సంవత్సరంలో మే మొదటి ఆది వారాన్ని నవ్వు దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించింది . దీనికి ప్రధాన కారణము భారతీయుడైన డాక్టర్ మదన్ కటార్య బొంబాయి ఫిజీషియన్ తను శాస్త్రీయ పరిశోధనలు జరిపి డబ్ల్యూహెచ్ కి సమర్పించిన మెదట వాళ్లు నవ్వు దినోత్సవాన్ని ప్రకటించడం జరిగింది . తను బెంగళూరు లాఫ్టర్ యోగ యూనివర్సిటీ ఇంటర్నేషనల్ స్థాపించి నేటి వరకు ప్రపంచ వ్యాప్తంగా సుమారుగా 200 క్లబ్బులను స్థాపించి దేశ విదేశాల్లో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు అని తెలిపారు . ఖమ్మంలో ప్రపంచ నవ్వు దినోత్సవం జరుపుకుంటున్నాం ఖమ్మం పట్టణంలోనే కాకుండా అన్ని ప్రాంతాల్లో 10 నుంచి 15 వరకు లాఫ్టర్ క్లబ్బులు నడుస్తా ఉన్నాయి అన్నారు. ఈ ప్రపంచ నవ్వు దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పెవిలియన్ గ్రౌండ్లో వెంకటన్న నవ్వు – నవుమా ద్వి శతక పద్య మంజరి జీవనానంద యోగ వాచక ముద్రల వైద్య గ్రంథ రాజ పుస్తకం ఆవిష్కరణ కూడా నిర్వహిస్తున్నాం , దీనిని అందరికీ ఉచితంగానే అందిస్తాము మరికంటి వెంకట్ న్యాయవాది అన్నారు . ట్రైనర్ బెంగళూరు లాఫ్టర్ యోగ యూనివర్సిటీ ఇంటర్నేషనల్ , ఫౌండర్ లాఫ్టర్ యోగసేవ క్లబ్స్ తెలంగాణ యోగ సంఘ రాష్ట్ర అధ్యక్షులు , నవ్వు శ్రీ శతక పద్య కవి , జీవనానంద యోగ వాచక ముద్రల వైద్య గ్రంథరాజకర్త.

# మధిరలో వేటగాళ్లను అదుపులోకి తీసుకున్న ఫారెస్ట్ అధికారులు

మధిర, మే 4, ప్రజాజ్యోతి

వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద ఇద్దరు నేరగాళ్లను అరెస్టు చేసినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు మధిర రేంజిలోని ఎర్రుపాలెం మండలం భీమవరం రిజర్వు ఫారెస్ట్ కంపార్ట్మెంట్ నెంబర్ 64 లోని అయ్యవారి గూడెం గ్రామంలో శుక్రవారం మే 3 వ తారీకు రాత్రి వేటగాళ్లు బుల్లెట్లతో లోడు చేసిన తుపాకీ తో వేటకు ప్రయత్నించిన ఇద్దరు వేటగాళ్లను అటవీ శాఖ అధికారులు మధిర ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకున్నట్లు డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ ఖమ్మం, సిద్దార్ధ విక్రమ సింగ్ ఐ ఎఫ్ ఎస్ మధిర ఫారెస్ట్ ఆఫీసు నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చేశారు. ఉప్పల సురేష్ నేతృత్వంలోని ఫారెస్ట్ అధికారుల బృందం విశ్వసనీయ సమాచారం తో అధికారుల బృందం బెమ్మారసంఘటనా స్థలానికి చేరుకొని అడవి జంతువులను వేటాడటానికి వచ్చిన వేటగాళ్లను అదుపులోనికి తీసుకున్నారు.

వేటగాళ్ల వివరాలు ఇలా ఉన్నాయి: వేటగాళ్లను ఏ వన్, ఏ శ్రీనివాస్ వయసు 52 ఇనగడప గ్రామస్తుడు, ఏ టు పి కృష్ణారావు, వయసు 53 ఇతను కొత్తపల్లి గ్రామస్తుడు. మారేశ్వర్ రావు ఇతను ఆటో నడుపుతాడు మరియు మాంసం వ్యాపారం చేస్తాడు. ఏ ఫోర్ అనే అతను పరారీలో ఉన్నాడు, ఏ వన్, ఏ టు, ఏ ఫోర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించిన వారు. %ూ%3 అనే అతను తెలంగాణ రాష్ట్రం మధిర మండలం లకు సంబంధించిన వాడు. ఏ వన్ ఏ శ్రీనివాస్ తన తండ్రి వద్ద ఉన్న తుపాకీతో ప్రాక్టీస్ చేసేవాడు. ఇద్దరు వేటగాళ్లు తమ ద్విచక్ర వాహనములతో వేటలో ఉండగా అటవీ అధికారులు వాహనములను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. వేటగాళ్లను వన్యప్రాణుల సంరక్షణ చట్టం కింద అరెస్టు చేసి మధిర మొదటి తరగతి న్యాయమూర్తి ముందు హాజరు పరిచినారు. ఆపరేషన్ను మధిర ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జయలక్ష్మి ఎంతో ధైర్య సాహసాలతో తమ టీం సభ్యు లు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ బి నాగేశ్వరరావు, ఎం రమేష్, ఎల్ సురేష్, పి శ్రీనివాసరావు, బి రాజేందర్, రాంబాబు లతో కలసి ఈ ఆపరేషన్ ను విజయవంతం చేసినారు. ఈ ఆపరేషన్లో పాల్గొన్న ఎఫ్బిఓ లా అందరికీ రాష్ట్రస్థాయిలో అవార్డులను అందించవలసినదిగా ప్రభుత్వమునకు




సిఫారసు చేయనున్నట్లు సిద్దార్ధ విక్రమ సింగ్ ఐఎఫ్ఎస్ విలేకరుల సమా దేశంలో తెలిపారు.వేటగాళు ఉపయోగించిన తుపాకీ, మరియు బుల్లెట్లు ను రెండు మోటార్ సైకిల్ లను సీజ్ చేసినట్లు తెలిపినారు.

## ఎంపీ వద్దిరాజు గట్టమ్మ తల్లికి పూజలు

ఖమ్మం, మే 4, ప్రజాజ్యోతి:

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ మహబూబాబాద్ లోకసభ నియోజకవర్గ అభ్యర్థి మాలోతు కవిత, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, సింగిల్ విండో ఛైర్మన్ మర్రి రంగారావులు ములుగు సమీపాన నెలకొన్న గట్టమ్మ తల్లిని దర్శించుకున్నారు.వారు ములుగు జిల్లా వెంకటాపురంలో ఎన్నికల ప్రచారానికి వెడుతూ మార్గమధ్యాన కాసేపు ఆగి గట్టమ్మ తల్లిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.



## తీన్మార్ మల్లన్నకు పి.ఆర్.టి.యు తెలంగాణ మద్దతు

### -పిఆర్టియు ఖమ్మం జిల్లా శాఖ

ఖమ్మం, మే 4 ,ప్రజాజ్యోతి:





బలహీన వర్గాల ఆశా జ్యోతి , ఎన్నో ఉద్యమాలు చేసిన వ్యక్తి , నిరుద్యోగుల , ఉద్యోగుల సమస్యలను మండలిలో ప్రశ్నించి పరిష్కార మార్గాలు కనుగొంటాడనే నమ్మకం తో గత నెల 30-04-24 న నల్గొండ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో 33జిల్లా కార్యవర్గ సభ్యులందరూ ముక్త కంఠంతో తీన్మార్ మల్లన్న కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ తీర్మానం చేసిన సందర్భంగా ఖమ్మం జిల్లా శాఖ నుంచి కూడా తీన్మార్ మల్లన్న కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు పి.ఆర్.టి.యు తెలంగాణ ఖమ్మం జిల్లా శాఖ నుంచి అధ్యక్షులు మట్టా శ్రీనివాసరావు , ప్రధాన కార్యదర్శులు కొమ్మినేని అనిల్ కుమార్ లు తెలిపారు.

## ఖమ్మం బిజెపి అభ్యర్థి గెలుపు కోసం ప్రచారంలో తాండ్ర వినీలరావు

ఖమ్మం, మే 4, ప్రజాజ్యోతి:

ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోదరావు విజయాన్ని కాంక్షిస్తూ వారి సతీమణి తాండ్ర వినీల ప్రచారం చేశారు. ఖమ్మం 57 వ డివిజన్లో మోడీ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బీజేపీ కి ఓట్లు అర్థించారు. జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చాజిల్లా ఉపాధ్యక్షుడు రుద్రగాని మాధవ్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఖమ్మం అభివృద్ధి కోసం కమలం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజనోత్ భద్రం, డివిజన్ నాయకులు జ్యోతుల యుగేందర్ నాయుడు, కనుమర్ల పూడి ఉపేందర్, పద్మ , విజయ రెడ్డి, జ్వాలా నరసింహారావు , వేల్పుల సుధాకర్ , వీరు గౌడ్, సుబ్బారావు,పుల్లయ్య, మహేందర్ సింగ్, , విజయ్, సాయికుమార్ బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు

### అందించిన స్వామీ బిచ్చాసాధు, సైదులు నాయక్..

తల్లాడ, మే 4, ప్రజాజ్యోతి :



క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకొని ముందు కెళ్లాలని స్వామీజీ ప్రముఖ పూజారి గుగులోతు బిచ్చా సాధు, ఉప్పల్ చలక మాజీ సర్పంచ్ బాదావత్ సైదులు నాయక్ అన్నారు. గ్రామంలో వెంకటేశ్వర స్వామి, బుడియా బాపు, ఆంజనేయస్వామి వారి జాతర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి వారి చేతుల మీదుగా బహుమతులు అందించారు. ప్రథమ బహుమతి దాత గుగులోతు శ్రీను 5016, ద్వితీయ బహుమతి దాత గుగులోతు నాగేశ్వరరావు 3016లను అందించిన బిచ్చసాదుజి, సైదులు నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కరపత్రాల దాత బాధావత్ శోభన్ ను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడల్లో ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ఇటువంటి పోటీలను ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ ప్రతినిధులను, దాతలను వారు ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో నాయకులు గుగులోత నాగేశ్వరరావు, బాధావత్ శోభన్, గుగులోతుశ్రీనునాయక్, గుగులోతునరసింహారావు, గుగులోతుమంగ్య, అజ్మీర నగేష్,తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా స్ట్రాంగ్ రూములకు ఈవీఎంల తరలింపు కార్యక్రమాన్ని పరిశీలించిన – జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం ప్రతినిధి, మే 4,ప్రజా జ్యోతి:

అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు అదనపు ఈవీఎం యంత్రాలను తరలించినట్లు ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాం నుండి అసెంబ్లీ సెగ్మెంట్ ల వారీగా స్ట్రాంగ్ రూమ్ లకు ఈ.వి.ఎం. తరలింపు కార్యక్రమాన్ని రిటర్నింగ్ అధికారి, శనివారం పరిశీలించారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 35 మంది అభ్యర్థులు పోటీలో ఉన్న నేపథ్యంలో 3 బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతున్నాయని, పోలింగ్ నిర్వహణకు గతంలో కేటాయించిన ఈవీఎం యంత్రాలకు అదనంగా బ్యాలెట్ యూనిట్లను ర్యాండమైజేషన్ ద్వారా జిల్లాలోని 5 అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కేటాయించినట్లు తెలిపారు. ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 888 బ్యాలెట్ యూనిట్లు శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల, పొన్నెకల్, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 725 బ్యాలెట్ యూనిట్లనూ శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల, పొన్నెకల్, మధిర అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 670 బ్యాలెట్ యూనిట్లు మధిర పాలిటెక్నిక్ కళాశాల, వైరా అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 630 బ్యాలెట్ యూనిట్లు వైరా సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ కి కేటాయించిన 735 బ్యాలెట్ యూనిట్లు జ్యోతి నిలయం హైస్కూల్ లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, సంబంధిత అధికారులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# హోమ్ ఓటింగ్ వేసిన వృద్ధులు

కారేపల్లి, మే4, ప్రజాజ్యోతి:

కేంద్ర ఎన్నికల సంఘం లోకసభ ఎన్నికల్లో మొదటి సారిగా ప్రవేశపెట్టిన ఇంటి నుంచే ఓటు హక్కును వినియోగించుకునే ప్రక్రియ తెలంగాణలో శుక్రవారం నుంచి ప్రారంభమైంది. 85 ఏళ్ల పైబడిన వృద్ధులు, 40శాతానికి మించి వైకల్యం ఉన్న దివ్యాంగులు ఈ విధానంలో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇప్పటికే ఇంటి నుంచి ఓటు వేసేందుకు నమోదు చేసుకున్న అర్హులైన ఓటర్ల గుర్తించిన అధికారులు సింగరేణి మండలం ఎంపీడీవో జి సురేందర్ శనివారం గేటు కారేపల్లి గ్రామంలో గోప్యంగా, సురక్షితంగా, స్వేచ్ఛగా వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ఉమామహేశ్వర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సెక్రటరీనగేష్, అంగన్వాడి టీచర్ విజయ, పోలింగ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది మండల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కంచి రమేష్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్, టిడిపి నేతలు, బీసీ సంఘ నేతలు, ప్రముఖులు

కారేపల్లి, మే 4, ప్రజాజ్యోతి:

సింగరేణి మండల కేంద్రం కారేపల్లి బస్టాండ్ సెంటర్ కు చెందిన టిడిపి పార్టీ సీనియర్ నాయకులు, ఎన్టీఆర్ వీరాభిమాని కంచి రమేష్ నాయుడు (54) శుక్రవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు .ఈ విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ శుక్రవారం రాత్రి రమేష్ పార్థివదేహాన్ని సందర్శించి , పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కారేపల్లి లో టిడిపి అంటే ముందుగా గుర్తొచ్చేది కంచి రమేష్ నాయుడుఅని, ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాల్లో.. చురుకుగా పాల్గొని ఎన్టీఆర్ పై తనకు ఉన్న అభిమానాన్ని చాటుకునేవాడన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ముగ్గుల పోటీల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో కంచి రమేష్ నాయుడు ముందుండి కార్యక్రమాన్ని విజయవంతం చేసేవాడని రమేష్ నాయుడుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రమేష్ నాయుడుకు నివాళులర్పించిన వారిలో పలువురు కాంగ్రెస్ నాయకులు తలారి చంద్రప్రకాష్ పగడాల మంజుల ఇమ్మడి తిరుపతిరావు మల్లెల నాగేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపు దేశ అభివృద్ధికి మలుపు

### కాంగ్రెస్ మండల నాయకులు నాగండ్ల జగన్

కారేపల్లి, మే 4 ,ప్రజాజ్యోతి:



కాంగ్రెస్ గెలుపు దేశ అభివృద్ధికి మలుపు అని, తెలంగాణ రాష్ట్రంలో రుజువైందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నాగండ్ల జగన్ అన్నారు. కారేపల్లి మండలం సీతారాంపురం లో శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ చేయలేని అభివృద్ధి పనులు, కేవలం మూడు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ చేసి చూపించిందన్నారు. ఈనెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో ప్రతి కార్యకర్త ఒక విరామం ఎరుగని సైనికుడిలాపనిచేసి కాంగ్రెస్ ఖమ్మంఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## పుష్పాల ఇందిరమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన ప్రముఖులు

కారేపల్లి, మే 4, ప్రజా జ్యోతి:

కారేపల్లి ఎస్ఐగా గతంలో పని చేసిన పుష్పాల రామారావు మాతృమూర్తి పుష్పాల ఇందిరమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. శనివారం కారేపల్లికి చెందిన కాంగ్రెస్, టిఆర్ఎస్ నాయకులు, ప్రముఖులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి వెళ్లి, పుష్పాల ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఎస్సై రామారావు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, బానోతు రామ్మూర్తి నాయక్, బద్దులాల్, విష్ణువర్ధన్ రెడ్డి. టిఆర్ఎస్ నాయకులు ఎస్కె గౌసుద్దీన్ ,కలియుల్లా ఖాన్ ,సద్దాం హుస్సేన్, మోసిన్ ,అబ్దుల్హమీద్, సోను, ముస్తఫ్ ,కొడదల కృష్ణతోపాటు నివాళు లర్పించారు.

## రామ సహాయం రామిరెడ్డి కి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న తెలంగాణ మాదిగ హక్కుల దండోరా

తిరుమలాయపాలెం, మే 4, ప్రజాజ్యోతి :



ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రామిరెడ్డికి మద్దతుగా టీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు తదన అనంతరం శనివారం కొక్కిరేణి గ్రామంలో ఎంపీటీసీ సభ్యులు అంబేద్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని కేంద్రంలో ఉన్న బిజెపి వంద రోజుల్లో వర్గీకరణ చేస్తానని మాట తప్పి మాదిగలను మోసం చేసిందని, బిజెపి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్నిమారుస్తామని ప్రచారం చేస్తున్న మనువాద పార్టీ బిజెపిని, దళితులకు మూడు ఎకరాల భూమి, దళిత బంధు, దళిత ముఖ్యమంత్రి హామీలతో దళిత జాతిని మోసం చేసిన బి ఆర్ ఎస్ పార్టీలను ఓడించాలని మాదిగ మాదిగ ఉప కులాలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుపెల్లి శ్రీనివాస్, మాదిగ జిల్లా ప్రచార కార్యదర్శి కనకపుడి వీరస్వామి, మాదిగ మండల అధ్యక్షులు వెంకన్న, మాదిగ రాజు, మాదిగ గ్రామ కమిటీ గద్దల నాగేశ్వరరావు, గుగ్గిల బిక్షమయ్య, రాధక్క, ఈశ్వరమ్మ, సతీష్ మాదిగ, వెంకులు, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.